కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 8 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 249, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

### ఇకపై అత్యంత చౌకగా
## ఇంటర్నెట్ సేవలు

టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్
సన్నాహాలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం




2

### శకుని పాత్ర పోషిస్తున్న
## విజయసాయి

సీఎం చంద్రబాబు వల్లే ఏపీ అభివృద్ధి
మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



2

# కాంగ్రెస్ పరాన్నజీవి పార్టీ

## దేశంలోని 13 రాష్ట్రాల్లో ఒంటరిగా అధికారంలో బీజేపీ

- ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన కాంగ్రెస్
- దేశంలో నెహ్రూ తరువాత మూడోసారి ప్రధాని అయ్యింది మోడీనే
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం
- సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణలో గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు తేడా లేమీ లేదన్నారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో జేపీ నడ్డా ప్రసంగించారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు జేపీ నడ్డా. దేశంలోని 13 రాష్ట్రాల్లో బీజేపీ ఒంటరిగా పాలిస్తోందని, మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి పాలిస్తోందని తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో అత్యధిక స్థానాలతో విపక్షంలో ఉన్నట్లు చెప్పారు. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తుందని జేపీ నడ్డా తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. మహారాష్ట్రలోనూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమని జేపీ నడ్డా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలపై కాంగ్రెస్ ఆధారపడిందన్నారు. బీజేపీతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదని విమర్శించారు. దేశంలో నెహ్రూ తరవాత మూడోసారి ప్రధాని అయ్యింది నరేంద్ర మోడీనే అని జేపీ నడ్డా తెలిపారు. నెహ్రూ మూడోసారి ప్రధాని అయినప్పుడు ప్రతిపక్షాలు లేవు. ప్రజల ఆశలను నిరాశకు గురి చేసి కాంగ్రెస్ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని అన్నారు. గుజరాత్‌లో బీజేపీ ఆరు సార్లు, నాలుగు సార్లు మధ్యప్రదేశ్, గోవా, హర్యానాల్లో హ్యాట్రిక్ కొట్టింది. ప్రతిపక్ష పార్టీలు ఏకమైనప్పటికీ జమ్మూ కాశ్మీర్ లో బీజేపీ మంచి ఓట్లు, సీట్లు సాధించింది. కాంగ్రెస్ పరాన్న జీవి పార్టీ తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, బీహార్ లో ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ ముందుకు వెళ్తుంది. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది' అని జేపీ ..మిగతా 2లో



# మేమిచ్చినన్ని ఉద్యోగాలు మీరిచ్చారా?

### నిరూపిస్తే ఢిల్లీలో నడి బజారులో క్షమాపణలు చెబుతా

### బీజేపీ అధ్యక్షుడు నడ్డాకు సీఎం రేవంత్ సవాల్

నల్లగొండ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్): దేశంలోనే మొదటి ఏడాదిలో 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది ఒక్క తెలంగాణలోనే నని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నల్గొండ కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తాము ఇచ్చిన ఉద్యోగాలు ఎక్కడైనా ఇస్తే.. ఢిల్లీ నడిబజార్ లో వచ్చి క్షమాపణ చెబుతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దని కేంద్ర మంత్రి నడ్డాను హెచ్చరించారు. ఎడాదిలో 21కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 2004 కోట్ల రుణమాఫీ జరిగిందని.. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పుకొచ్చారు. 24గంటల కరెంట్ ఇచ్చి 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. రోజు 18గంటలు ..మిగతా 2లో

### మహిళల ఆర్థికాభివృద్ధికి ఐదేళ్లలో
## రూ.లక్ష కోట్ల రుణాలు



2

ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి
## మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం



### ఆహ్వానించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి ..మిగతా 2లో



### యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్
## జాతికి అంకితం

మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రం దిశగా అడుగులు
2025 మార్చినాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తికి సన్నద్ధం
జాతికి అంకితంచేసిన సీఎం రేవంత్ రెడ్డి

2

### ఈగిల్ వ్యవస్థతో
## గంజాయి నిర్మూలన



పాఠశాలల నుండే డ్రగ్స్ వ్యతిరేక పోరాటం
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
టీచర్-పేరెంట్స్ మీటింగ్‌లో బాబు హెచ్చరిక

బాపట్ల, డిసెంబర్ 7 (నిఘా న్యూస్): డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తామన్నారు. ఈగల్ వ్యవస్థపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మిాటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి ..మిగతా 2లో



2

### లగచర్ల బాధితుల పక్షాన
## బీఆర్ఎస్ పోరాటం

మీ పోరాటానికి అండగా ఉంటాం
ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు

## ఏడాది పాటు అద్భుతమైన పాలన

మరో 15 ఏళ్లు మాదే అధికారం
ఏడాది పాటు అద్భుతమైన పాలన
రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం
తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక ..మిగతా 2లో

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం


రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
హైకోర్టును ఆశ్రయించిన ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!



హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన ..మిగతా 2లో

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం

హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి. ఒకవైపు పనులు ఊపందుకుంటున్న సమయంలోనే ప్లాంట్ నిర్మాణంలో ప్రభుత్వం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఈ ప్లాంట్ లో 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించనుందని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. మరోవైపు కరోనా మహమ్మారితో 10వేల మంది కార్మికులు స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో రెండేళ్ల పాటు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడంతోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి 22 కిలోమీటర్ల పైపు లైన్ తో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బొగ్గు రవాణా కోసం సమీపంలో జాన్‌పహాడ్ రైల్వే క్రాసింగ్ నుంచి ప్లాంట్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 8కి.మీ రైల్వేలైన్ నిర్మించారు. ప్రతిరోజు ప్లాంట్‌కు అవసరమయ్యే 50 వేల టన్నుల బొగ్గును రామగుండం నుంచి యాదాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తున్నారు. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షిస్తున్నారు. దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్?కు అనుసంధానం చేసేందుకు మార్గం సుగమమైంది. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరులోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన పురోగతి సాధిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయువును విడుదల చేస్తూ ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేశారు. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కావడంతో విద్యుత్ కాంతులు పంచేందుకు పవర్ ప్లాంట్ సిద్ధమైంది. ప్లాంటుకు అనుసంధానంగా రైల్వేలైన్లు పూర్తికావడంతో ప్లాంట్ ద్వారా తెలంగాణకు 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) రూ.928.52 కోట్ల అంచనాతో ఈ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపను నిర్మించనుంది. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదాయాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2025 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళ్లు పనిచేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్‌షిపను జెన్‌కో నిర్మిస్తోంది. 11 అంతస్తుల బహుళ అంతస్తుల సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి. మరోవైపు కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపం కానుంది. వివిధ రాష్ట్రాలు, సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగియనున్న నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఆశాదీపం కానున్నది. రాష్ట్ర విద్యుత్తు అవసరాల కోసం ఇతర రాష్ట్రాల పవర్ ప్లాంట్లతో చేసుకున్న కీలక ఒప్పందాల గడువు రెండు, మూడేండ్లలోనే ముగియనుంది. 2024- 25లో 2,284 మెగావాట్లు, 2025 -26లో 2,400 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగుస్తాయి. వీటితో పాటు మరో 2,899 మెగావాట్ల సోలార్ విద్యుత్తు వినియోగ ఒప్పందాలు సైతం ముగియనున్నాయి. రామగుండం యూనిట్ -7కు చెందిన 87.76 మెగావాట్ల ఒప్పందం 2026 -27లో ముగియనుంది. 2028-29లో 583.9 మెగావాట్ల సింహాద్రి ఒకటో దశ ఒప్పందం ముగియనుండగా, అదే ఏడాదిలో వెయ్యి మెగావాట్ల ఛత్తీస్‌గఢ్ ఒప్పందం గడు వు సైతం 2028-29లో ముగియనుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి పవర్ ప్లాంట్ రాష్ట్రాన్ని విద్యుత్తు కష్టాల నుంచి బయట పడేయనుంది. ప్లాంట్ లోని 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండవ యూనిట్ ను సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్లాంటును జాతికి అంకితం చేశారు. ఈ నెలాఖరు నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా రెండు యూనిట్లను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్రానికి వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఉన్నారు.




# ఏడాది పాటు అద్భుతమైన పాలన

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు.తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరి ఏడాది సందర్భంగామాట్లాడారు. ఏడాది పాటు అద్భుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు.ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు. విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు. మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నామన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ – ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది.



తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

# లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం

మొదటి పేజీ తరువాయి...

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరపున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరపున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.





## కాంగ్రెస్ పరాన్న జీవి పార్టీ

మొదటి పేజీ తరువాయి...

జేపీ నడ్డా తెలిపారు. ఈ మూడు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అస్తవ్యస్థం చేశాయని మండిపడ్డారు. ఢిల్లీ స్థాయిలో బీజేపీ కొత్త గేమ్" ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శిం చారు జేపీ నడ్డా. రూ.15 వేల రైతు భరోసా ఇవ్వలేదన్నారు. రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని మాట తప్పిందని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతు, మహిళా, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని నడ్డా విరుచుకుపడ్డారు. ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని ఇవ్వలేదని జేపీ నడ్డా మండిపడ్డారు. షాదీ ముబారక్ ద్వారా రూ. లక్ష నగదు, తులం బంగారం ఇస్తామని మోసం చేసిందని జేపీ నడ్డా విమర్శించారు.

## శకుని పాత్ర పోషిస్తున్న విజయసాయి

నంద్యాల డిసెంబర్ 7 (నిఘా న్యూస్) వైసీపీ నిర్వాహకం రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదని, చంద్రబాబు కన్నా పవన్ మేలు అని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అనడం సరికాదని, శకునిపాత్ర పోషించేలా విజయసాయి మాటాలున్నాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామం మజరా రామ సముద్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి, గ్రామ దేవత సుంకులా పరమేశ్వరి ఆలయాల నిర్మాణాలకు గ్రామస్థులతో కలిసి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇదేళ్ళు రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. ఆ నష్టాన్ని పూడ్చేందుకు రాష్ట్ర ప్రజలు చంద్ర బాబు నాయుడుకు అధికారం ఇచ్చారని బైరెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి నిధులు తెస్తూ వైసీపీ చెడగొట్టిన వ్యవస్థలను బాగుచేస్తున్న చంద్రబాబుపై విజయసాయి అవాక్కులు చెవాక్కులుగా మాట్లాడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం అని బైరెడ్డి అన్నారు.


## మేమిచ్చినన్ని ఉద్యోగాలు మీరిచ్చారా?

మొదటి పేజీ తరువాయి...

పనిచేస్తున్నామని.. అయితే, సోషల్ మీడియాలో అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 16వేల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము నెలకు 6500కోట్లు వడ్డీ కడుతున్నామని అన్నారు. సంక్రాంతి తర్వాత ఖచ్చితంగా రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. సన్నాలే పండించండి.. 500 బోనస్ ఇస్తాం.. చివరి గింజ వరకు కొంటాం అని వ్యాఖ్యానించారు. రేషన్ దుకాణాల్లో, హాస్టల్ విద్యార్థులకు మీరు పండించిన సన్నాలతోనే అన్నం పెడతామని అన్నారు. నల్గొండకు 400కోట్లతో రింగ్ రోడ్డు, 35వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు, 50వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. మూసీ కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి తీరుతామంటే బీ ఆర్ ఎస్ అడ్డుపడుతోందని వివరించారు. మూసీ అడ్డుకునే ఏక లింగాన్ని మూసీలో ముంచండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటల నల్గొండ జిల్లా ప్రజలే మూసీ ప్రక్షాళనకు అడ్డువచ్చే వారిని చూసుకోవాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటూ.. పునరుజ్జీవనం చేసి గోదావరి జలాలు ఇస్తామని అన్నారు. కేసీఆర్ మూసీ ప్రక్షాళన వద్దంటే బీ ఆర్ ఎస్ పార్టీ ఉండదని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

## ఈగిల్ వ్యవస్థతో గంజాయి నిర్మూలన

మొదటి పేజీ తరువాయి...



లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్ర బాబు, లోకేష్ మాట్లాడారు. తల్లి దండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయ మాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండించే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు. బాపట్ల సభలో చంద్రబాబు కొద్దిసేపు మౌనం పాటించారు. దీని వెనుక గొప్ప సంస్కారం ఉంది. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థి ప్రసంగించాడు.. ఆ విద్యార్థితో సీఎం మాట్లాడటం ప్రారంభించారు. ఇంతలో మసీదులో నుంచి నమాజ్ ప్రారంభమైంది. వెంటనే సీఎం చంద్రబాబు మౌనం పాటించారు.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించారు. నమాజ్ ముగిసిన వెంటనే.. మళ్లీ సీఎం చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైంది.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి...

తప్పకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథి గృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## తెలంగాణకు మోదీ సర్కార్ ఏం చేసిందో చెప్పాలి

**గత ప్రభుత్వం అడగలేదనే నెపంతో దాట వేసే ధోరణి**

**మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు**

హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది అయిన సందర్భంగా ఓ వైపు ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇదే సమయంలో పాలకపక్షం వైఫల్యాలపై బీజేపీ సరూర్ నగర్‌లో బహిరంగ సభకు ప్లాన్ చేసింది. ఈ క్రమంలో బీజేపీపై రుసరుసలాడారు మంత్రి పొన్నం ప్రభాకర్. చారిత్రాత్మక ప్రాంతం చార్మినార్ నుంచి బీజేపీపై పలు ప్రశ్నలు సంధించారు మంత్రి పొన్నం. గడిచిన 11 ఏళ్లలో తెలంగాణకు మోదీ సర్కార్, ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకి ఏమి ఇవ్వక పోగా, గత ప్రభుత్వం అడగలేదనే నెపంతో దాట వేసే ధోరణిని తప్పుబట్టారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మొన్న వరదలు వచ్చినప్పుడు నష్ట పరిహారం ఇవ్వకుండా తెలంగాణపై వివక్ష చూపలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. గతంలో ఆర్కియాలజీ- టూరిజం మంత్రిగావున్న కిషన్‌రెడ్డి మీ ముద్ర ఏది? హైదరాబాద్ నగరానికి ఏం చేశారనేది సరూర్ నగర్ సభలో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అంటే చెరువులకు కేరాఫ్ అని, దాన్ని బాగు చేసుకోవడం తమ బాధ్యతగా చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం కేంద్రాన్ని అన్నిరకాలుగా తెలంగాణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కానీ ఎలాంటి చలనం లేదన్నారు. ముమ్మాటికీ తెలంగాణ ప్రయోజనాలకు నెరవేరుస్తున్నామని చెప్పుకొచ్చారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు

హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణా నికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు

హైదరాబాద్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్): ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిపిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2096కి పైగా గ్రామ పంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు. ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో షాదీ ముభారక్ లబ్దిదారులైన జమీల అస్మతుల్లా, సయాద మొహమ్మద బేగం, షాహన బేగం, హాజీన బేగం లకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రూ. లక్షా నూట పదహారు వేల విలువగల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ మైనారిటీ అధ్యక్షులు డా మొహమ్మద్ రఫీఖ్ పాల్గొన్నారు.

–బాలాపూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):

## బిజెపి సభకు తరలిన మల్లాపూర్ శ్రేణులు

### మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు



**మల్లాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ఆరు అబద్దాలు 66 మోసాలు కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై సరూర్ నగర్ లో శనివారం నిర్వహించిన ముఖ్యఅతిథిగా జేపీ నడ్డా పాల్గొన్న బహిరంగ సభకు బిజెపి మల్లాపూర్ నుంచి బిజెపి నాయకులు మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరిన వెళ్లారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో మల్లాపూర్ నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బహిరంగ సభకు మల్లాపూర్ డివిజన్ బిజెపి నాయకులు సీనియర్ నాయకులు మాజీ కాన్సిలర్ కే.శవరం ఆంజనేయులు రవిగంగాధర్ తునికి గణేష్, టి నర్సింహా, నల్ల రాంచందర్, బాలమణి మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లడం జరిగింది.

## హరి హర క్షేత్రంలో శంకు పూజ



**చిలుకా నగర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర గాయత్రి అంజనేయు స్వామి దేవాలయం పునర్ నిర్మాణంలో భాగంగా శనివారం ఉప ఆలయాలకు శంకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గాయత్రి దేవి అమ్మవారి ఆలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ అయ్యప్ప స్వామి వారి గర్భఆలయములకు శంకుస్థాపన చేసి శంకులను స్థాపించడం జరిగింది. ఆలయకమిటీ, చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోమకర్ రెడ్డి దంపతులు, అయ్యప్ప సేవా సమితి చిల్కానగర్ స్వాములవారు ఆలయ ప్రధాన అర్చకుల సమక్షంలో శంకులను స్థాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ కోశాధికారి అమృత్ రావు, ఉపా కోశాధికారి ఆడెపు అంజయ్య, గోనె అంజయ్య కావాలి నర్సింహ్మా, పి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఆటో డ్రైవర్ల ధర్నా



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** జమ్మికుంటలో మహిళా ఉచిత బస్సు విధానానికి వ్యతిరేకంగా ఆటో యూనియన్ ధర్నా ఒకరోజు బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మారపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఫ్రీ బస్సు వల్ల ఆటో డ్రైవర్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారని. ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కుటుంబ పోషణకు చాలా ఇబ్బంది అవుతుందని నెలవారి కిస్తీకి కూడా కష్టమవుతుందని తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన మడత వెంకట్



**ఇల్లందు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ అయిత ఫంక్షన్ హాల్ లో మేడిపెల్లి అమర్ కుమార్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మడత వెంకట్ గౌడ్. ఈ కార్యక్రమంలో మడత అభిమానులు, ఎక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రూపులకు అతీతంగా.. తెలంగాణలో ఒకే ఒక పద్మశాలి సంఘం

- పద్మశాలి సంఘాల ఐక్యత కోసం కృషి
- అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం



**ఉప్పల్, డిసెంబరు 7 (నిఘా న్యూస్):** పద్మశాలి సంఘాల ఐక్యతకు కృషి చేస్తున్నట్లు అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వజాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పిలుపునిచ్చారు. శనివారం ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్లో ఉప్పల్ నియోజకవర్గం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం స్థాయి పద్మశాలి సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ఒకే ఒక పద్మశాలి సంఘం ఉంటుందని అదే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అని గతంలో ఉన్న అన్ని సంఘాలను ఐక్యం చేస్తూ రాష్ట్రస్థాయిలో సమన్వయ కార్యక్రమాలు నడుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12 శాతానికి పైబడి పద్మశాలి సమాజం ఉందని అదే దామాషాలో చట్టసభల్లో వాటా తీసుకోవడానికి తెలంగాణ పద్మశాలి సమాజం తగు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సామాజిక వర్గాల వారీగా రాజకీయాలు నడుస్తున్నట్లు ప్రస్తుత తరుణంలో చట్టసభల్లో తగు వాటాకై పద్మశాలి సమాజాన్ని చైతన్యం చేయుట కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అధ్యక్షునిగా గెలుపొందిన వల్లకాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ తనను అత్యంత మెజార్టీతో గెలిపించిన పద్మశాలి కుల బంధువులందరికీ కృతజ్ఞతలు చేశారు. అందరి అభిష్టాల ప్రకారం పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అందరినీ ఐక్యం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 17న హరిహర కళాభవన్ లో జరిగే పూర్తి రాష్ట్రస్థాయి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి దేవ సాని బాలచందర్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘాల ఐక్యత కృషి చేస్తున్న ఈగ మల్లేశంను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్, బోడుప్పల్, నాచారం, మల్లాపూర్ తదితర కాలనీల పద్మశాలి సంఘం పెద్దలు వడ్డేపల్లి కిషోర్, పాశి కంటి మల్లేశం, సాయిని అమృతం, పున్న సత్యనారాయణ, వర్కాల వెంకట స్వామి, బిక్షపతి, సకినాల ప్రసాద్, బోడ విద్యాసాగర్, బెజగం శ్రీనివాస్, పెండెం నాగార్జున,కోడెం రమేష్, సుల్తాని జగన్నాథం, దాసరి శ్రీనివాస్, రాచకొండ శివకుమార్, క్యాతం శ్రీనివాస్, ఆలె నరేందర్ లతోపాటు పెద్ద ఎత్తున పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

# తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

### తిరుమల ధర్మ ప్రచార పరిషత్ నగర ఇన్చార్జి డా.మల్లు వేంకటరెడ్డి



**కర్నూలు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** గీత జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలకు ఈ సంవత్సరం 6వ అధ్యాయం ఆత్మ సంయమ యోగం నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా సంపూర్ణ భగవద్గీత కంఠస్థం చేసిన వారికి కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక విభాగంగా, 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై పోటీలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంపూర్ణంగా భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాలు లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాలు పైబడిన వారికి మరొక విభాగంగా మొత్తం నాలుగు విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించబడును. నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందించబడును. ఈ పోటీలు 8 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి కర్నూలు జిల్లా వారికి కర్నూలు నగరం, సి.క్యాంపు లోని టి.జి.వి.కళాక్షేత్రం నందు సోమవారం నంద్యాల జిల్లాకుగాను నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహించబడును. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానములు నుండి ప్రశంసా పత్రం అందించబడునని తెలిపారు. పూర్తి వివరములకు 9059802265 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



**బిక్కవోలు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేరెంట్ ,టీచర్స్ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను సాధనంగా ఆహ్వానించి పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థులు, ప్రగతిని హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేసి విద్యార్థుల బాగోగులను తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం తల్లితండ్రులకు రంగోలి టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పిఎంసి చైర్మన్ పంపన వీర సూర్యనారాయణ సారధ్యంలో తల్లితండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిక్కవోలు మండల స్పెషల్ ఆఫీసర్ విజయ కుమారి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా తల్లిదండ్రులకు విద్యార్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పాఠశాల సాధించిన విజయాలు కావలసిన సదుపాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరించి వారి బాగోగులను నడవడికను చదువును ఎప్పటికప్పుడు చూస్తూ ఉండాలని పిల్లలు పక్కతోవ పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేలా వారిని ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని ఉపాధ్యాయులకు సహకారాన్ని అందిస్తే పిల్లల బంగారు భవితకు బాటలు వేసిన వారు అవుతారని తెలిపారు. ఈ సమావేశంలో లక్కీ డిప్ ద్వారా ప్రతి తరగతి నుండి లక్కీ పేరెంట్ ను నిర్ణయించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ముగ్గుల పోటీల్లో, టగ్ ఆఫ్ వార్ నందు విజేతలకు ముఖ్య అతిథుల ద్వారా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు అతిథులతో కలిసి తల్లిదండ్రుల భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరారెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు జయ కృష్ణారెడ్డి పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి సూరిబాబు వెంకటరమణ అంజని కుమార్ శ్రీనివాసరెడ్డి తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభివృద్ధి కమిటీ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలకు పుట్టినిల్లు గొల్లల మామిడాడ

### బాస్కెట్ బాల్ టీంలకు కిట్ల పంపిణీ



**పెదపూడి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడలో జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు గొల్లల మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా మహిళ జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లలమామిడాడ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ ఎంపీటీసీ క్రీడాకారుడు తమలంపూడి శివరామరెడ్డి సౌజన్యంతో పురుషులు, మహిళ రెండు టీములకు బాస్కెట్ బాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి చక్రవర్తి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి మాణిక్యాలరావు పాల్గొన్నారు. మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొలుగూరి గౌరీ శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తమలంపూడి శివరామరెడ్డి నేతృత్వంలో పురుషులు, మహిళ రెండు టీములకు కిట్లను అందజేయడం జరిగింది. గత మూడు రోజులుగా మహిళ బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరం గొల్లల మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా జట్టుకి కోచ్ గా జడ్పీ హైస్కూల్ పీడీఐ గోపాలకృష్ణ తర్ఫీదునిచ్చారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులను వసతి భోజన ఏర్పాట్లను మామిడాడ బాస్కెట్ బాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివరామ రెడ్డి మాట్లాడుతూ గొల్లలమామిడాడ క్రీడలకు పుట్టినిల్లు అని క్రీడాకారులకు గొల్లలమామిడాడలో ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని వారు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్ మామిడాడ బాస్కెట్ బాల్ కార్యదర్శి చిర్ల వెంకటకృష్ణారెడ్డి కోశాధికారి ద్వారంపూడి యువ రాజారెడ్డి అప్పారెడ్డి బుల్లి గంగిరెడ్డి సూరారెడ్డి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పప్పు రె,డ్డి తాడి వీర రాఘవరెడ్డి మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పార్టీ విస్తరణకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### సిపిఐ నేతలు శిలువేరు శ్రీనివాసరావు అన్నవరపు సత్యనారాయణ



**మధిర, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీ పరిధి మడుపల్లి గ్రామం నుంచి కామ అచ్చయ్య కుటుంబం శనివారం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మడుపల్లి నియోజకవర్గంలో తదితర పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా పేదలకు సిపిఐ అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని, ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. మడుపల్లి గ్రామంలో సభ్యత్వ పునరుద్ధరణ, చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, గ్రామంలో సభ్యత్వాన్ని సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



**చిలుకానగర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ లో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో మహా భాగ్యమని,రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ పునః నిర్మాణ భాగంలో నూతన విగ్రహాన్ని ఇచ్చే అవకాశం మాకు దొరకడం ఎంతో మహాభాగ్యం అన్నారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు చిలుకా నగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అరుణ్ పటేల్



**రామంతపూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ యూత్ కాంగ్రెస్ ఫలితాలు లో భారీ మెజారిటీ రావడం, హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ప్రజా పాలన ఉత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గంలో ఉత్సవాలు జరపాలని కోరారు.

## పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి



**ఉప్పల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారండివిజన్, రాఘవేంద్రనగర్ కాలనీకి సంబంధించిన వెంకటరాములు అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని స్థానిక నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓసి ద్వారా 60 వేల రూపాయలు, జే భాను 60 వేల రూపాయలు, మీర్పేట్ కైలాషగిరి, ఎల్ ఓ సి రూ.60 వేలను ఎల్లారెడ్డి గూడ కాప్రా డివిజన్ మంజూరు చేయించి శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బజారు జగన్నాథ్, ఆగం రెడ్డి రావుల శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ కిరణ్, మహేష్ యాదవ్ రాజన్, రాఘవేందర్ గుప్తా, పూజారి హనుమంత్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్




**ములుగు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోతల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం విద్యాధికారి చంద్రకళ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి పిల్లల గూర్చి సూచనలిస్తూ ఈ వయస్సు గల పిల్లలు వారిని కొన్ని దురల్వాట్లకు గురిచేస్తుందని అందువల్ల తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో క్రమశిక్షణ అలవాటు పరుచుకుంటే విద్య దానంతట అదే వస్తుందని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత మాట్లాడుతూ కళాశాలలో అనునిత్యం జరిగే కార్యక్రమాలను వివరిస్తూ తల్లిదండ్రులు వారి పిల్లల చదువు, ప్రవర్తన గూర్చి నేరుగా వచ్చిగాని, ఫోన్ ద్వారా గాని కళాశాల ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను అడిగి తెలుసుకోవచ్చునని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు అన్ని విధాల అధ్యాపకులకు సహకరించాలని కోరారు. తదుపరి విద్యార్థుల హాజరు శాతం, వివిధ సబ్జెక్టుల మార్కులను తల్లిదండ్రులకు తెలిపారు. దీనితో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ప్రిన్సిపాల్ కు కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామారావు, లక్ష్మయ్య, మంజు ప్రద, హరి గోపాల్ యాదవ్, రఫీ, సారంగపాణి, సృజన, కవిత, రామాంజలి, రజిని, కిరణ్, భద్రయ్య, నరేందర్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులకు గాను ట్రాఫిక్ మళ్లింపు



**మేడ్చల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ కమిషర్ బి.నాగి రెడ్డి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సి ఐ హనుమాన్ గౌడ్ కలిసి మార్కెట్ రోడ్డులో పర్యటన చేయడం జరిగింది. తుమ్మ చెరువు నుండి ఎస్బిఐ వరకు ప్రస్తుతం ఉన్న యూజీడి లైన్ మరమ్మత్తుల కారణంగా ట్రాఫిక్ ను స్వామి వివేకానంద విగ్రహం నుండి మార్కెట్ మీదుగా డైవర్షన్ చేయుటకు ట్రాఫిక్ అధికారుతో కలిసి ప్రణాళికా సిద్ధం చేసినట్లు తెలిపారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుపై ఉన్న వీధి వ్యాపారులు వారి వ్యాపారాలను రైతు బజారుకు మార్చుకోగలరని సూచించారు. రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని అక్కడి షాప్ యజమానులకు, వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మద్రి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ డి ఈ విజయ లక్ష్మీ, ఏ ఈ సురేందర్ నాయకు, నాయకులు మద్రి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు





**ఇల్లందు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలోని సీతారామ టాకీస్ ఎదురుగా రోడ్లపై షాపులు నిర్వహించడంతో ప్రజలు అనేక ఇబ్బందుల కు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా, శనివారం మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో, అట్టి షాపులను ప్రక్కకు జరపడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ మున్సిపల్ టౌన్ ప్లానర్ సతీష్ తెలిపారు.

## భోజన కార్మికులకు వేతనాలు చెల్లించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్



**అడ్డగూడూరు, నవంబర్ 7 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుడూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం కల్తీ జరగడంతో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.అయిన కూడా ప్రభుత్వనికి మాత్రం చలనం లేకుండా పోయిందని అన్నారు. గత 4 నెలలుగా మధ్యాహ్నం భోజనం వండే కార్మికులకు బిల్లులు ఇప్పటివరకు చెల్లింక పోవడంతో ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడి కార్మికులు కూడా మాకు బిల్లులు రాక పోతే మేము వంటలు ఎలా చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వనికి మాత్రం చలనం లేకుండా పోయింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెడింగ్ లో ఉన్న బిలులను విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజాపాలన ఉత్సవాలలో కళాకారుల ఆట పాట




**అడ్డగూడూరు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు -2024 సంవత్సరంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజా పాలన కళాయాత్ర చేపట్టడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై అడ్డగూడూరు మండల జానకీపురం,ధర్మారం, లక్ష్మిదేవికాలువ, చిన్నపడిశాల, చౌల్లరామారం గ్రామాలల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆట పాటలతో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులు,మాపల్లె శంకర్, బోనాల నరేందర్,రాచకొండ రంగన్న, మైసొల్ల సురేష్,లింగస్వామి,పాశం రాములు, యాటసంధ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు



**నారాయణపేట, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 19 వేల రూపాయలు, 10 బైక్ లు, నాలుగు సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని 8 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# పూడూరులో సాయిబాబా విగ్రహాల ప్రతిష్ట





**మేడ్చల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో మూడవ రోజు విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గవ్యాంతపూజలు, గర్తన్యాసములు, రత్నన్యాసములు, పీఠన్యాసము, ధాతుస్థాపన, యంత్రప్రతిష్ఠా, మూర్తిప్రతిష్ఠ, పూర్ణాహుతి, బలిప్రదానము, కలశోద్వాసన, కుంభాభిషేకము, ప్రథమదృష్టి, ప్రథమ దర్శనము, నీరాజన మంత్రపుష్పములు, మహదాశీర్వచనము, పండిత సత్కారములు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీమంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, సద్గురు సాయికుమార్ బాబా, మేడ్చల్ సీఐ అద్దాని సత్యనారాయణ, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ అమ్మగారి శైలజ విజయానందారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచులు అప్పంగారి జగన్ రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కోలా వెంకటేష్, బాబు యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, కోఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కౌన్సిలర్ కౌడే మహేష్, మాజీ ఎంపీటీసీ నీరుడి రఘులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణా రెడ్డి అతిథులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, శేషీ కుమార్, మర్కంటి కృష్ణ, జీ.పరమేష్, లక్ష్మణ్, శివ యూత్ సభ్యులు, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన అంటేనే అభివృద్ధి.. మండల అధ్యక్షుడు బాల్ రెడి



**ముస్తాబాద్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఘనంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారని. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువత కోసం క్రీడలను ప్రారంభించారు. క్రీడలతో మానసిక, శారీరక ధృఢత్వం సోదర భావం ఏర్పడుతుందని బాల్ రెడ్డి తెలిపారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల విధ్వంసానికి తెర తీసి ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పండగ వాతావరణం నెలకొన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సంవత్సరకాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నిరుద్యోగులు, ఉద్యోగులు విద్యార్థులు సకల జనులు రైతులు ఆనందోత్సవాలతో నెంబర్ వన్ రైజింగ్ తెలంగాణ అంటూ ఉత్సవాలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే అభివృద్ధి అని సకల జనులకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ యువజన విభాగంలో ఎన్నికైన యువ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21న.. ఎల్ బి స్టేడియంలో సీఎం క్రిస్మస్ వేడుకలు

## క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్




**ఉప్పల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ స్వరూప్ నగర్ లోని హెూరేబు చర్చిలో శనివారం ఉప్పల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్స్ నాయకుల సమావేశం గోన పిలిఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఈసీఐఎల్, కుషాయిగూడ మల్లాపూర్, హబ్సిగూడ రామంతపూర్, చర్లపల్లి, ఎ.ఎస్.రావు నగర్, తదితర డివిజన్ల ఫెలోషిప్ అధ్యక్షులు సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ఉప్పల్ లో తెలంగాణ క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులు కూడా ప్రారంభమై త్వరలో భవనం క్రైస్తవ సమాజానికి అంకితం కానున్న నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుండి అత్యధిక స్థాయిలో క్రైస్తవులు ఎల్బీ స్టేడియంలో జరగనున్న క్రిస్మస్ డిన్నర్ కు క్రైస్తవులు పాల్గొని, రాష్ట్రం కోసం తెలంగాణ ప్రభుత్వం గురించి ముఖ్యమంత్రి ప్రజా పరిపాలన మరింత చురుకుగా కొనసాగించేందుకు క్రైస్తవులు పాస్టర్లు ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ కన్వీనర్ యెహెజ్కేలు, రెవ డా.గోన పిలిఫ్, రెవ ప్రభాకర్, రెవ వసంత రావు, రెవ అగ్రిప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు



**వలిగొండ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** వలిగొండ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచినటువంటి తెలంగాణ రాష్ట్ర యువజన కమిటీ సభ్యులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మూడోసారి గెలిచినటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రజాపాలన భువనగిరి నియోజకవర్గంలో ఏడాది పూర్తయిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ భువనగిరి గడ్డపై 40 ఏళ్ల చరిత్ర తిరగ రాసిన భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్టేట్ ప్రెసిడెంట్ డెలిగేట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు పల్సం సతీష్ గౌడ్ యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి, మండల నాయకులు యాస నవీన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో.. ప్రధానమంత్రి చిత్రపటం ఉండాలి



## రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి

**బాలాపూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానమంత్రి చిత్రపటాన్ని పెట్టాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కోరారు. శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని చిత్రపటాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉంటాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రధానికి గౌరవం ఇవ్వకపోతే ప్రజలు రాష్ట్రంలో ఎలాంటి తీర్పును ఇచ్చారో అదే గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లోకం, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి లాలా సందీప్ సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గోపాల్, సైదులు, దేశపాక జగన్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ వాసికి డాక్టరేట్ ప్రధానం




**వేములవాడ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** యునైటెడ్ నేషన్, ఇంటర్నేషనల్ పీస్ యునియర్శిటీ వారు వేములవాడ పట్టణంకు చెందిన పంపరి శంకరయ్య కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. పీస్ యునివర్సిటీ వారు తమిళనాడు రాష్ట్రం, ఊటీ లోని జెమ్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టరేట్ ప్రదాన కార్యక్రమంలో సేవా కార్యక్రమాలలో ఆవార్డులు పొందినందుకు గాను యునివర్సిటీ వైస్ చాన్సలర్ ఎస్.చెల్లదురాయి, లక్ష్మి కుండన్, ఎం.కదిర్వెల్, రిజిస్టర్ గోపికన్నన్ చేతుల మీదుగా పంపరి శంకరయ్య డాక్టరేట్ పొందారు. డాక్టర్.పంపరి శంకరయ్య డాక్టరేట్ పొందినందుకు గాను మిత్రులు, అభిమానులు, మేదావులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టరేట్ ప్రదానం చేసిన పీస్ యునివర్సిటీ వారికి కృజ్ఞతలు తెలిపారు.

## డోన్ కు కేంద్రీయ విద్యాలయం మంజూరు

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా.బైరెడ్డి శబరి శనివారం చెప్పారు. కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ కేంద్రీయ విద్యాలయంలో సీబీఎస్ఈ సిలబస్ ను బోధిస్తారని శబరి వివరించారు. ఈ విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 50 శాతం సీట్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 25 శాతం, ఎస్ సీ, ఎస్ టీ, బీసీ, మైనారటీ, ఆర్థికంగా వెనుకబడ్డ వారి పిల్లలు చదువుకునేందుకు 25 శాతం సీట్లు కేటాయిస్తారని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 27 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా, ఆంధ్రప్రదేశ్ కు 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా అందులో నంద్యాల జిల్లా డోన్ పట్టణంకు కేంద్రం కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం సంతోషంగా ఉందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కేంద్రీయ విద్యాలయం వల్ల ప్రతి ఏటా నంద్యాల జిల్లా విద్యార్థులు 960 మంది సెంట్రల్ సిలబస్ తో చదువుకునే అవకాశం ఉందని, 63 మందికి ఉద్యోగాలు వస్తాయని ఇంత మంచి అవకాశం డోన్ పట్టణానికి కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు నంద్యాల జిల్లా ప్రజలతరుపున ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## మల్లాపూర్ లో దశల వారిగా అభివృద్ధి పనులు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవాని నగర్ కాలనీలో 25 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు ధర్మారెడ్డి, కుంటి కృష్ణ, ఇస్మాయిల్, ముత్యంరెడ్డి, జమ్మయ్య, వెంకటరెడ్డి, మధు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పైళ్ల ప్రవీణ్ కుమార్, ఉస్మాన్, సీతాల వీరస్వామి, రఘు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభకు తరలిన నాచారం నేతలు




**నాచారం, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** 6 అబద్ధాలు.. 66 మోసాలు కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై సరూర్ నగర్ లో శనివారం నిర్వహించిన ముఖ్యఅతిథిగా జేపీ నడ్డా పాల్గొన్న బహిరంగ సభకు బిజెపి నాచారం డివిజన్ నుంచి పెద్ద ఎత్తున బయలుదేరిన నాయకులు కార్యకర్తలు అబద్ధపు గ్యారంటీలు, హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదిద్దాం అంటూ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మల్కా ప్రకాష్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ ప్రధాన కార్యదర్శిలు కొమ్మ గల్ల నవీన్ కుమార్, బొల్లం చంద్రమౌళి,శ్రీధర్రెడ్డి, రవికాంత్, రాజిరెడ్డి, గోపి, శేఖర్ గుప్తా, ప్రతాపరెడ్డి, రమేష్, బాలరాజ్, చారి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, లావణ్య, రజియా ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మంచి సమాజాన్ని నిర్మించే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన పేరెంట్-టీచర్ మీటింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మధురవాడ చంద్రపాలెం హై స్కూల్లో శనివారం జరిగిన మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైనారు. విద్యారంగం పటిష్టానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్ పేర్కొన్నారు.

*-భీమిలి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):*

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంఈఓ



**రామడుగు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** సీఎం కప్ 2024 లో భాగంగా రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామస్థాయి క్రీడలను శనివారం ప్రారంభించారు. ఈ క్రీడల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు గ్రామంలోని 100 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ క్రీడా అవకాశాల్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. ఈ క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 10వ తేదీన రాముడు మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్, వైస్ ప్రిన్సిపల్ మల్లారెడ్డి, పిడి, పిఈటిలు వీర్ పాల్ రెడ్డి, ఆశాలు, రాజశేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం భవనానికి నిధులు కేటాయించాలని వినతి




**రామడుగు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ వీరాంజనేయ రెడ్డి సంఘ భవనం అసంపూర్తిగా ఉన్నందున భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని రెడ్డి సంఘం సభ్యులు శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా రెడ్డి సంక్షేమ సంఘం స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ తోపాటు స్మశానవాటికలు లాఖరు గది నిర్మించుకోవడానికి నిధులు కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పీచు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్ర విద్యాసాగర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రెడ్డి సంఘం పాలకవర్గం, సభ్యులు తదితరులున్నారు.

## పశువైద్య శిబిరాలను ప్రారంభించిన డీన్ శ్రీనివాస్



**రామడుగు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** రామడుగు మండలం వెలిచాల, దత్తోజిపేట గ్రామాలలో పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల కోరుట్ల, పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ రామడుగు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ మెగా పశు వైద్య శిబిరాలను శనివారం కోరుట్ల పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ శిబిరానికి పశు వైద్య కళాశాల అత్యున్నత నిపుణులు చివరి సంవత్సర పశు వైద్య విద్యార్థులు పశువులను పరీక్షించి తగు చికిత్సలు నిర్వహించారు. రెండు గ్రామాలలో 495 రకాల వివిధ పశువులకు సమస్యలను పరిక్షించి వైద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్లు వెంకటేశ్వర్లు, నాగరాజు, శకారం, అంబిక, శ్రీనివాస్, అనిల్, జగన్మోహన్ రెడ్డి, రవి, విశాల్, సురేష్, రవికాంత్, ప్రియాంక, సాయి చరణ్, రామడుగు పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్, వెదిరా పశువైద్యాధికారి మనోహర్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన మండల స్థాయి ఓటర్ల లిస్టు



**తూప్రాన్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలకు గాను 114 వార్డులకు సంబంధించిన పూర్తి మహిళా, పురుషుల ఓటర్ లిస్ట్ ల సంఖ్య ఎంపీడీవో కార్యాలయంలో నోటీసు ద్వారా అతికించడం జరిగింది. తూప్రాన్ మండల పరిధిలో పురుషులు 7244 ఉండగా, మహిళలు 7545 ఉన్నారు మండల స్థాయిలో మొత్తము ఓటర్ల సంఖ్య 14789 ఉండగా ఇట్టి వివరాలను సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో నోటీస్ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

# గౌతమ్ నగర్ రైల్వే గేట్ తో ఇబ్బందులు

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాలనీ సంఘాలు



**మల్కాజిగిరి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ డివిజన్ కు చెందిన పలు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డిని వినతి పత్రం అందజేశారు. శనివారం బోయిన్ పల్లి లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్, దయానందనగర్, మల్లికార్జు నగర్, సాయి నగర్, భవాని నగర్, వాణి నగర్ కాలనీల అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే కు సమస్యను వివరించారు. గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడడంతో రాక పోకలు సాగించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్ద కాలంగా అత్యవసరమైన 108, ఫైర్ వాహనాలు రావడానికి ఆలస్యం అవుతుందని అలాగే కళాశాల, పాఠశాల తోపాటు ఉద్యోగస్తులకు నిత్యం అవస్థలు తప్పడం లేదని పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడుతున్నామని గౌతమ్ నగర్ లో ఆర్ యు బి కానీ, లేదా ఆర్ఓబి కానీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ కిరణ్ పట్నాయక్, కందిబండ నరసింహారావు, అచ్యుతరావు, నర్సింగ్ రావు, గోపాల్ రెడ్డి తది తరులు ఉన్నారు.

# మద్దూరులో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

### గ్రామస్థాయి యువకులకు సువర్ణ అవకాశం




**మద్దూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో భాగంగా నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడల పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రామ పంచాయతీ స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆర్డిఓ రామచందర్ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడలు గ్రామస్థాయిలో నిర్వహించడం గ్రామాలలో ఉన్నటువంటి క్రీడల నైపుణ్యతను పెంచడానికి తోడ్పడుతాయని తెలిపారు. ఎస్ఐ రామ్ లాల్ మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారులు నైపుణ్యతను పెంచుకొని ప్రజల సంరక్షణకు దేశ సంరక్షణకు యువకులు పాటుపడాలని కొనియాడారు. మరియు ఈ సంవత్సరం జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రాజశేఖర్, శివ, వరుణ్, లను ఆర్డీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎమ్మార్వో మహేష్ గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత, గ్రామ యువకులు సీనియర్ క్రీడాకారులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రామడుగులో ఆటో బంద్ విజయవంతం



**రామడుగు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆటోల బంద్ లో భాగంగా రామడుగు మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో బంద్ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఫ్రీ బస్సు అమలు చేయడం వల్ల ఆటో డ్రైవర్ల అందరం నష్టపోతున్నామని, ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాడంతో పాటు ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే కాకుండా ఓలా, ఉబర్, రాపిడో ల ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లను నిషేధించి ఆటో డ్రైవర్లకు చేయూతనివ్వాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్ణ శ్రీను, ఉత్తెం కుమార్, పెసరి కనకరాజు, చందా అనిల్, బోలుమల్ల రవి, బాబు, నరసయ్య, అనిల్, సాగర్, శ్రవణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలకు నిప్పు పర్యావర ణానికి ముప్పు

### వరి కొయ్యలు కాల్చితే భూసార నష్టం



**ధర్మపురి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** యాసంగి పంట సాగుకు సిద్ధమౌతున్న రైతులు ప్రస్తుతం పంట కోసిన తర్వాత వరి కొయ్యలు పొలంలోనే కాలుస్తున్నారని అలా చేయడం వల్ల నేల సారం కోల్పోతుందని ధర్మారం మండలం వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు.గ్రామ గ్రామాన కోసిన పంట చేనులో పోస్టర్ల ద్వారా రైతులకు ఏఈఓలు అవగాహన కల్పిస్తున్నరన్నారు.పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నాశనం అవుతాయని పంట పొలంలోనే వరికొయ్యలను మురగబెట్టాలన్నారు.వరి కొయ్యలు కాల్చకుండా భూమిలోనే మురుగ పెడితే పంటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారాన్నారు.పొలంలో మంటలు వేయడం వల్ల మన గ్రామాల పొలాల పై నుండి ఉండే విద్యుత్ లైన్లు కు,నీటి పైపులు కు, కరెంట్ మోటార్లు,మన పశు - పక్షాదులకు, ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయన్నారు.గతంలో వరి కోసిన తర్వాత నీరు పెట్టాక ఆ వరి కొయ్యలు చనిపోగానే ఆ భూమిని మరోసారి దున్నితే వరికొయ్యలు మొత్తం చనిపోయేవి. దాంతో ఆ పొలంలో పోషకాలతోపాటు కర్బన శాతం పెరుగుతుంది. అంతేకాక ఆ వరి కొయ్యలు కుల్లిపోయేందుకు ఎకరంలో 150 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా వేస్ట్ డీ కంపోజర్ చల్లడంతో మురిగి నేల సారవంతం అవుతుంది. రైతు సోదరులు విధిగా వీటిని పాటించి తమ భూసారాన్ని పెంపొందించుకోవాల్సిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఏఈఓ దొంగతుర్తి క్లస్టర్ సంటి వినీత్,ఏఈఓ కటికనపల్లి క్లస్టర్ కంబాల సతీష్,మల్లాపూర్ క్లస్టర్ ఏఈఓ కొక్కుల శివకృష్ణ,బోట్ల వనపర్తి క్లస్టర్ ఏఈఓ రాహుల్ రైతులు పాల్గొన్నారు.

### స్టెరాయిడ్ ఔషధాలు..

# అవసరానికి మించి వాడితే దీర్ఘకాలిక అనారోగ్యం



### జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్ గౌడ్

**తాండూరు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో అర్హత లేని వైద్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి జ్వర లక్షణాలతో ఉన్న ప్రజలకు తెలిసి తెలియని వైద్యం చేస్తూ, వారికి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులుగా తయారు చేస్తున్నారని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్ గౌడ్ వెల్లడించారు. అర్హులైన డాక్టర్ల సూచనలు లేకుండా స్టెరాయిడ్ ఔషధాలు పరిమితికి మించి వాడితే దీర్ఘకాలిక రోగాలే శరణ్యం అని స్పష్టం చేశారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్ గౌడ్ వారి సతీమణి అయిన చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దివ్య గౌడ్ తాండూరు పట్టణ కేంద్రంలోని విజయ సాయి ఆసుపత్రిలో కుటుంబ సభ్యుల సమేతంగా ఆసుపత్రి 5వ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత లేని వైద్యులు రోగులకు అవసరం లేకున్నా, అవసరానికి మించి ప్రతి చిన్న జ్వర లక్షణాలకు, నొప్పులకు, జలుబుకు స్టెరాయిడ్ ఔషధాలను ఇవ్వడంతో వారు దీర్ఘకాలిక రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందని పునరుద్ఘాటించారు. అవసరం లేకున్నా, అవసరానికి మించి స్టెరాయిడ్ ఔషధాలు వినియోగించడంతో కలిగే దుష్పరిణామాలను తెలిపారు. శరీరంలో చక్కెర స్థాయి పెరగడం, ఎముకలు బలహీనం కావడం, ఊబకాయం పెరగడం, ప్రధానంగా వ్యాధి నిరోధక శక్తి పూర్తిగా తగ్గడం, కంటి సమస్యలు ఏర్పడడం, రక్తపోటు పెరిగిపోవడం, హార్మోన్ల సమతుల్యత దెబ్బతినడం, ఆరోగ్య వ్యవస్థ దెబ్బ తినడం, తదితర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని స్పష్టంగా పేర్కొన్నారు. చాలా కాలం పాటు స్టెరాయిడ్ ఔషధాలు వాడిన వారికి అకస్మాత్తుగా తగ్గిస్తే ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలు ఏర్పడడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని స్పష్టంగా వివరించారు. వీరికి ఆరోగ్యంగా తయారు చేయాలంటే అర్హులైన డాక్టర్లకు తలకు మించిన భారం అవుతుందని తెలిపారు. కావున ప్రజలు జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే, ఏవైనా చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఏర్పడితే, త్వరితగతిన జ్వరం తగ్గుతుందని అర్హత లేని వైద్యుల దగ్గరికి వెళ్లి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తెచ్చుకోవద్దని కోరారు. అర్హులైన డాక్టర్లకు సంప్రదించి వైద్య సేవలు పొందడం ఆరోగ్యానికి సురక్షితమని హితవు పలికారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వలిగొండ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన మేరు సంఘం మండల అధ్యక్షుడు ఆదమూలం సోమేశ్ మేనకోడలి వివాహం శనివారం జయశ్రీగార్డెన్ లో ఘనంగా జరిగింది. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో ఆదిమూలం గోపి, ఆదిమూలం రమేష్, రామగిరి, వెంకటేష్, మునగాల వెంకటేష్, పోటీశెట్టి సంతోష్, కీర్తి రాజు,వెంపటి మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో కాంగ్రెస్ ఏడాది సంబరాలు



**మల్కాజిగిరి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ప్రజా పాలన ఇన్చార్జి ప్రమోద్ కుమార్ విచ్చేసి కేక్ కట్ చేశారు. నాయకులు కార్యకర్తలు స్వీటు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బీకే శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి, పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్,ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, మోతే సాయికుమార్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్, సానాది శంకర్, సయ్యద్ మబ్బు, ఫరీద్, ఫారూఖ్, ప్రభ,రోజా రమణి, శారదా, సిరిగిరి రాజు,కుమార్, పిట్టల నాగరాజు రామచందర్, చెన్నారెడ్డి, శ్రీరామ్, ఇస్తారి, బాలరాజు యాదవ్, ఆగమయ్య, ధర్మేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## టిబి శిక్షణ ప్రదర్శనపై కేంద్రమంత్రి సమీక్ష



**హైదరాబాద్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డిస్ట్రిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ల కోసం ఎర్రగడ్డలోని రాష్ట్ర టిబి శిక్షణ, ప్రదర్శన కేంద్రం (ఎస్ టిడిసి) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన చేసిన ప్రోగ్రామ్ ఆఫీసర్లను గౌరవించడంతో పాటు, మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఎన్ టి ఈ పి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు డాక్టర్ శ్రీదేవి ని ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డుతో గౌరవించారు. ఈ అవార్డును కార్యక్రమానికి ముఖ్య అతిథులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, తెలంగాణ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఎమ్‌డీ ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, మెడ్చల్ మల్కాజ్‌గిరి ఆరోగ్య శాఖ అధికారుల సిబ్బందుల తరపున డాక్టర్ శ్రీదేవిని ప్రాతిష్ఠాత్మక అవార్డు సాధించినందుకు అభినందించారు.

## చెరువులో జారిపడి వ్యక్తి మృతి



**తూప్రాన్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువులో ఉదయం వాకింగ్ అని వెళ్లి చెరువులో జాడి జారిపడి చనిపోయిన సంఘటన తూప్రాన్ పెద్ద చెరువులో చోటుచేసుకుంది. మృతుడి కుమారుడు చంద్రశేఖర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సటుకూరి బాలరాజు (46) వాకింగ్ నిమిత్తం చెరువు కట్ట పైకి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు ప్రాంతంలో గాలించగా బైకు కనబడడం జరిగింది. అంతేకాకుండా చెరువు ప్రాంతాన్ని గాలించి చూడగా చెరువులో పడి మృతి చెందియున్నాడని పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం



**తిరుపతి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** సత్యనారాయణపురంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలాగా సంస్కరణ చేస్తానని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణం 38వ డివిజన్ కార్పోరేటర్ అనితా,జెడ్పీ హై స్కూల్ హెడ్ మాస్టర్ సంధ్యా, మాల కార్పోరేషన్ డైరెక్టర్ కూమారమ్మ, అలిపిరి సిఐ కిషోర్, నాగరాజు నాయుడు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే.. తెలంగాణకు నవోదయ విద్యాలయాలు

## లోక్‌సభ మాజీ నేత నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు కావటం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరి చేసిందన్నారు.ఈ మేరకు శనివారం లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపి ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల సౌకర్యార్థం 2016 సంవత్సరంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభ లో నామ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడంతో పాటు పలుమార్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకించి మాట్లాడటం, ప్రశ్నలు కూడా సంధించిన సందర్భాన్ని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు. నూతన జిల్లాలు ఏర్పాటుకు ముందు రాష్ట్రం లో కేవలం 9 జిల్లాల్లోనే నవోదయ విద్యాలయాలు ఉండేవని మిగిలిన జిల్లాల్లో కూడా నవోదయ విద్యాలయాలు మంజూరు కావాలని ఆ సమయంలోనే సీఎం కేసీఆర్ కూడా ప్రధానికి లేఖ రాశారని నామ గుర్తుచేశారు. పార్లమెంట్ కు ఎన్నిక అయిన నాటి నుండే తెలంగాణ గళం వినిపించిన నామ అందులో భాగంగా 2019 లోక్‌సభలో బోధన సిబ్బంది రిజర్వేషన్ బిల్లు-2019 పై చర్చ సందర్భంగా కూడా నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరానని గుర్తు చేశారు. 2022 మార్చిలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన జిల్లాలలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు జరగలేదని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం తోపాటుగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యపేట, యాదాద్రి భువనగిరి,మహబూబ్‌నగర్, వనపర్తి,జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పలుమార్లు కోరడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటు వలన రాష్ట్రంలోనే అత్యధిక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు జనాభా కలిగిన ఈ జిల్లాలో గిరిజనుల అక్షరాస్యత స్థాయి పెరుగుతుందని, అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడంతో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నామ పేర్కొన్నారు. అంతే కాకుండా సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, కొత్త విద్యాలయాలతో విద్యారంగ అభివృద్ధి సులభమవుతుందని తెలిపారు. ఈ నవోదయ విద్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు పెద్ద ప్రోత్సాహం లభిస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మంజూరైన కొత్త ఏడు నవోదయ విద్యాలయాలతో రాష్ట్రంలో వాటి మొత్తం సంఖ్య 16కి చేరిందన్నారు.



కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్.బి.నగర్ ఏసిపి కృష్ణయ్యను రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు పరామర్శించారు. చికిత్స జరుగుతున్న తీరును, కృష్ణయ్య ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి అధికారులతో చర్చించి కమీషనర్ తెలుసుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆశించారు. సీపీ వెంట ఎల్.బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

*-మల్కాజిగిరి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):*

## పాఠశాలకు సౌండ్ సిస్టం బహుక రించిన విద్యార్థి



**కాకినాడ రూరల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ రమణయ్యపేట ఉన్నత పాఠశాల లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో భాగంగా పూర్వపు విద్యార్థి జీ.భవిత పాఠశాలకు సౌండ్ సిస్టమును బహుకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు బృందం మాట్లాడుతూ చదువుకున్న స్కూలు దేవాలయం తో సమానం అని ఆ దేవాలయానికి ఎంతో కొంత సాయం చేయాలనే దృక్పథంతో సౌండ్ సిస్టం అందించిన కవితను ఉపాధ్యాయ బృందం ఆశీర్వదించారు.

## తల్లిదండ్రులుబాధ్యతాయుతంగా ఉండాలి

### ఎంపీటీసీ చిన్నం వీరరాఘవ రెడ్డి



**బిక్కవోలు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ చిన్నం వీర రాఘవరెడ్డి, సభ్యులు పురుషోత్తం రెడ్డి, పి ఎం సి చైర్మన్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నం మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండాలని ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని ఉన్నత విలువలు కలిగే విధంగా విద్యాబోధన క్రమశిక్షణ నేర్పించాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ఉపాధ్యాయులకు వదిలివేయడమే కాకుండా వారి జీవితం పట్ల అవగాహన వచ్చేవరకు అనుక్షణం విద్యార్థులను ఒక కంట కనిపెడుతూ ఉండాలని చెడు మార్గాల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు.

## మేము సైతం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన





**మద్దూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఉమ్మడి మద్దూరు మండలంలోని భూనిడ్ గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేము సైతం ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ సేవా కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు అటంకాలపైన మానవతా విలువలపైన తల్లిదండ్రులు పిల్లల మధ్య అంతరించిపోతున్న బంధాలు అనుబంధాలపై, గురువుల పట్ల భక్తి, జీవిత లక్ష్యాల పట్ల క్రమశిక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నకేశవరెడ్డి, మేము సైతం ఫౌండర్ పెంటన్న, సీఆర్పీలు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** దివ్యాంగులు మహిళలు, ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 4.5 కోట్లతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బంక్ లో దాదాపు 24 మంది దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు ఇదే బంక్ నుంచి పెట్రోల్, డీజిల్ ఇక్కడే కొనుగోలు చేయాలని కోరారు. ఈ బంక్ దేశం, రాష్ట్రంలోనే మొదటిదని చెప్పారు. దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం



**తిరుపతి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు మాజీ తుడా చైర్మన్, గొల్ల నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, శ్రీవెంకటేశ్వర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రెడ్డమ్మ మరియు ఉపాధ్యాయ బృందము కలసి బ్యాండ్ వాయిద్యాలతో ఆయనకు పలువురు నాయకులకు స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం సరస్వతీ పూజతో దీపారాధన వెలిగించి సమావేశాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు, సభాధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు బి,రెడ్డమ్మ సమావేశాన్ని ప్రారంభిస్తూ పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అన్నిటిని కూడా సవివరంగా వివరిస్తూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను ప్రతి సంవత్సరం వారి ఉత్తీర్ణతను బడికి హాజరవుతున్న హాజరు శాతం పట్టికను 1వ తరగతి నుండి 5వ తరగతి దాకా వివరాలన్నిటినీ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు వివరించారు,ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ బడి నందు మా పిల్లలకి గానీ మాకు గానీ ఎలాంటి ఇబ్బంది లేదు,కానీ ప్రాథమిక పాఠశాలకు ఉన్నత పాఠశాలకు ఇరువైపులా రెండు దారులు ఉంటే బాగుంటుందని సూచించారు, ఒకే దారి ఉండటం వలన ప్రాథమిక పాఠశాల పిల్లలకి ఉన్నత పాఠశాలలో చదువుతున్న పిల్లలకి చుట్టూ తిరిగి రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని రెండు పాఠశాలలకు కూడా రెండు దారులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఇదే ప్రాథమిక పాఠశాల నందు పూర్వ విద్యార్థిని అని తెలియజేస్తూ ఈ పాఠశాలలో చదువుకున్న వాళ్ళందరూ కూడా చాలామంది ఉన్నత పదవుల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు విద్యా కమిటీ చైర్మన్ తోనూ తల్లిదండ్రులతోనూ మమేకమై పాఠశాల అభివృద్ధి కోసం తగిన సలహాలు సూచనలు, పిల్లల చదువుల నిమిత్తం ఎలాంటి శ్రద్ధలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో 35 డివిజన్ కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ ని,తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరా చారి,డివిజన్ ఇంచార్జ్ రవిశంకర్ యాదవ్, కల్పన, టిటిడి సూపరింటెంట్ నరేంద్ర, ఎస్ఎంసి చైర్ పర్సన్ సురేఖ, ఆముదాల వెంకటేష్ అందరినీ సభా వేదికకు సభాధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు బి రెడ్డమ్మ పాల్గొన్నారు.



మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయ విగ్రహ ప్రతిష్టాపనలో మేడ్చల్ మండల మాజీ జెడ్పీటీసీ అమ్మవారి శైలజ రెడ్డి,పూడూరు మాజీ సర్పంచ్ గోంగళ్ళ జ్యోతి రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డి దంపతులు వారిని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

*-మేడ్చల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):*

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబిత

- చెక్కులిచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు
- తులం బంగారం హామీని నెరవేర్చాల్సిందే



**బాలాపూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదార్లందరికి రాష్ట్ర ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 113 షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు బాలాపూర్ మండల కార్యాలయంలో ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పెళ్ళైన ఆడబిడ్డల తల్లులు తులం బంగారం ఎప్పుడు వస్తుందని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మండల ఎమ్మార్వో ఇందిరా దేవి, కార్పొరేషన్ కమీషనర్ సరస్వతి వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు వరకు మెట్రో రైలు

- మాట నిలబెట్టుకున్న బీజేపీ
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు హామీతోనే సాధ్యమైంది
- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి



**సంగారెడ్డి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** పటాన్‌చేరు వరకు మెట్రో రైలు తెచ్చి బీజేపీ తన ఎన్నికల హామీని నెరవేర్చిందని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి ఈ ప్రాజెక్టు సాధనను అభినందిస్తూ, నవోదయ పాఠశాలల స్థాపనతో విద్యా రంగం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని, అందువల్లే భారతదేశం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారుతుందని తెలిపారు. పటాన్‌చేరు మెట్రో రైలు ప్రాజెక్టు ఎంపీ రఘునందన్ రావు ఇచ్చిన హామీ ఫలితమని, నవోదయ పాఠశాలలు విద్యా రంగానికి కొత్త దిశ చూపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, గోదావరి అంజి రెడ్డి, గతంలో విద్యాశాఖ మంత్రిగా దామోదర రాజనర్సింహ విధులు విస్మరించారని ఆరోపించారు. విద్యా రంగంలో కాంగ్రెస్ చేసిన నిర్లక్ష్యానికి భిన్నంగా, బీజేపీ ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం ఎక్కువైందని, వారి పాలన మీద ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్య మవుతుందనీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు హామీలకే పరిమితమయ్యాయని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదకొండు నెలల పాలనలో వెయ్యి అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెలమ సంఘం నాయకుడు కారంగుల లింగారావు ఇన్స్పెక్టర్ అశోక్ ను కలిసి ఎమ్మెల్యే శంకర్ పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శంకర్ పై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన ఇన్స్పెక్టర్ ను కోరారు.

*-అంబర్ పేట్, డిసెంబర్ 7 (నిఘాన్యూస్):*

# అంబర్ పేట చే నంబర్ మార్గంలో రాక పోకలకు అనుమతి

## మిఠాయిలు పంచిపెట్టిన కార్పొరేటర్, విపక్ష నేతలు



**అంబర్ పేట, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా గత ఏడాదిన్నరగా అంబర్ పేట చే నెంబర్ మార్గంలో నిలిచిపోయిన వాహనాల రాకపోకలకు శనివారం ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులు అనుమతించారు. అయితే హెవీ వెహికిల్స్ కాకుండా కేవలం ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలకు మాత్రమే ట్రాఫిక్ పోలీసులు ఈ మార్గంలో అనుమతిచ్చారు. ఈ ప్రధాన రహదారిని మూసీవేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇటీవలనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తుది దశకు చేరడంతో ఫ్లైఓవర్ కింద భాగంలో వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్న ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వలేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు గల్లీల్లో నుంచి వెళుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కోసారి గల్లీల్లో కూడా ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయి.దీన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నర్సింహారెడ్డి తదితరులు ఈ విషయాన్ని అంబర్ పేట కాలేరు వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఈ మార్గంలో రోడ్డు మూసివేత కారణంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ట్రాఫిక్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే ఈ మార్గంలో వాహనాలను అనుమతించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్,ఇన్స్పెక్టర్ లెనిన్ బాబులు వాహనాలను అనుమతిస్తే ఎలాంటి ఇబ్బందులు రావొచ్చనే విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యాసాధ్యాలను పర్యవేక్షించారు. పెద్ద వాహనాలు కాకుండా ద్విచక్ర వాహనాలు, కార్లు ఆటోలకు అనుమతించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుంచి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లెనిన్ బాబు,ఎస్సై గోపీ కిరణ్ రెడ్డి లైట్ వెహికిల్స్ కు రోడ్డును తెరిచి వాహనాల రాక పోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా బాగ్ అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, కాలేరు మణికంఠ కె.మధుసూధన్ రెడ్డి, అనంతుల అనిల్, కె.రామారావుయాదవ్, కె.లింగారావు, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ తదితరులు ఛే నెంబర్ చౌరస్తాకు చేరుకొని వాహనాల రాక పోకలకు అనుమతి ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా నరకం అనుభవిస్తున్న వాహనదారుల ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. అయితే వాహనాల అనుమతితో ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు సరైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు

### పంచాయతీ సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాని



**తిరుపతి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పలు పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన పలు పంచాయతీల సర్పంచులు. అనంతరం పంచాయతీలోని సమస్యలను సర్పంచ్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పార్టీలకు అతీతంగా అభివృద్ధి వైపు ముందుకు వెళ్దామని సర్పంచులకు తెలిపిన ఎమ్మెల్యే. మీ పంచాయతీలో ఏ సమస్య వచ్చిన స్థానిక నాయకుల ద్వారా నా దృష్టికి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కారమయ్యే విధంగా ముందుకు వెళ్తానని సర్పంచులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలానికి చెందిన కూటమి ప్రభుత్వం నాయకులు గణపతి నాయుడు సునీల్ చౌదరి, మధు సోదరులు పాల్గొన్నారు.


## చంద్రాజుపాలెంలో.. ఉపాధ్యాయ, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




**బెల్లంకొండ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని చంద్రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంను తలపించింది. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల పూర్వ విద్యార్థులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు గంగారం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సాంబశివరావు, జయరామిరెడ్డి, బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒర్చు రాంబాబు, పార్లమెంట్ బీసీ నెంబర్ ఆనంద్ బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


## ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### డీఎస్పీ హనుమంతరావు



**బెల్లంకొండ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో శనివారం పోలీసులకు ప్రజలకు మధ్య మంచి స్నేహపూర్వం అనుబంధాలు ఉంటేనే ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ధైర్యంగా పోలీస్ స్టేషన్ కి వస్తారని సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డుల పరిశీలనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్టేషన్ నుండి రికార్డులు తెప్పించుకొని పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి పిటిషన్ కి భద్రంగా జాగ్రత్త పడాలని తెలియజేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఇది పోలీస్ స్టేషన్ లేక కార్పొరేట్ ఆఫీస్ లాగా చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారి బాధ్యతని తెలియచేశారు. ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో బెల్లంకొండ మండల పరిధిలో క్రైమ్ రేట్ ని పూర్తిగా అదుపులో ఉంచాలని తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని డి.ప్రవీణ్ పై పూర్తి నమ్మకం ఉందని తెలియజేశారు. అలాగే సీఐ సురేష్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో తన మార్క్ మార్పులు చేస్తారని నమ్మకం ఉందని అన్నారు దాదాపు రెండు గంటల పైన స్టేషన్ పరిధిలో ఉండి అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి తన సంతృప్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ తో పాటు ఎస్ఐ ప్రవీణ్ కానిస్టేబుల్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిక్కవోలు సుబ్బారాయుడికి వీఐపీల తాకిడి





**బిక్కవోలు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి అంటే తెలియని వారు ఎవరు ఉండరు ప్రాచీన కాలం నుండి శ్రీ గోలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువైయున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ షష్ఠి మహోత్సవాలు ఆరు రోజులు దే దివ్యమానంగా నిర్వహిస్తారు షష్ఠి రోజు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి వస్తారు. దానికి తగ్గట్టు ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి లోటు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈసారి కూడా ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. పోలీసు వారు పకడ్బందీగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచనల మేరకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వామి వారిని దర్శనం చేసుకోవడమే కాకుండా రాష్ట్ర మంత్రి రామచంద్రపురం నియోజకవర్గం ఎమ్మెల్యే సుభాష్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీ భవ్య తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరి వెంట ఆలయ కమిటీ చైర్మన్ పల్లె శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ వారు దగ్గరుండి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు జరిపించి వారికి తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు.

# ఓయ్ తప్పి వెలమలపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ప్రతినిధుల డిమాండ్

**అంబర్ పేట, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నల్లకుంటలో ఏర్పాటుచేసిన మీడియా



సమావేశంలో వెలమ అసోసియేషన్ కోశాధికారి చెప్యాల హరీష్ రావు, మాజీ కార్యవర్గ సభ్యుడు వి.రవీందర్ రావు,శ్రీశైలం వెలమ చౌల్ట్రి కమిటీ సభ్యుడు గోనె ప్రదీప్ రావు, నాయకులు కారంగుల లింగారావు,రాముడు, రాజేందర్ రావు, తదితరులు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధి ఒక సామాజిక వర్గంపై అలా మాట్లాడడం సరికాదన్నారు. కులాన్ని కించపరచడం చాలా తప్పు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సోయితప్పి మాట్లాడటం ఆమోదయోగ్యం కాదని, అనాగరికమైన చర్య అని వారు దుయ్యబట్టారు. వెంటనే వెలమ కులస్తులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా మాట్లాడకుండా సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు హెచ్చరించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెలమలంతా హైదరాబాద్ కు వచ్చి ఎమ్మెల్యే ఇంటితో పాటు అసెంబ్లీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# కార్పొరేషన్ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ

**వరంగల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరపాలక మున్సిపల్ కార్పొరేషన్ సిబందికీ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత చీవుకుల సతీష్ సహకారంతో శనివారం రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరపాలక కార్మికులకు రగుల పంపిణీ కార్యక్రమం చేశారు. రగ్గుల దాత చీవుకుల సతీష్ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో కూడా రంగలీల మైదానం వాకర్ అసోసియేషన్ బ్లడ్ క్యాంప్ సందర్భంగా అప్పుడు టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేసి అదేవిధంగా రామజన్మ భూమిలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఏర్పాటు చేసినప్పుడు వారికి తోచిన సహాయం చేస్తూ రంగలీలా మైదానం వాకార్స్ అసోసియేషన్ వారికీ ఎల్లవేళలా సహకారం అందిస్తూ ముందుకు నడిపిస్తున్న చివుకుల సతీష్ కు ఈ సందర్భంగా రంగలిలా మైదానం వాకర అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఎంహెచ్ఓ రాజేష్ సీఎంహెచ్వో రాజిరెడ్డి 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మారావి జిల్లా 30 ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ ఏ వి పి తడక కుమారస్వామి 303 గవర్నర్ పంచభట్ల ఎల్ల గౌడ్ ఎలెక్టెడ్ గవర్నర్ కూరాకుల భారతి మాజీ గవర్నర్ చింతం సారంగపాణి కోశాధికారి



కస్తూరి, నాయకులు రోజా ముఖ్య అతిథులుగా విచ్చేశారు సిబ్బందితోపాటు రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంబేద్కర్ ఉపాధ్యక్షులు గుడిమల్ల మోహన్ ప్రధాన కార్యదర్శి సిరంగి రాజ్ కుమార్ సలహాదారులు వంగరి కోటి, కదారి కుమార్ అసోసియేషన్ నాయకులు బండి. రాజమణి గూడూరు మల్లేశం రవి యాదవ్ గుర్రపు కిరణ్ తాళ్ల కుమార్ శ్రీపతి కుమార్ రణం శ్రీనివాస్ నరిగెళ్లచెన్న దేవర రాజేందర్ వాసూరి శీను దేవర శ్రీనివాస్ జవాన్లు ఓరుగంటి జీవన్ కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే రాజన్న కోడెల అప్పగింత

### ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం, తనపై ఆరోపణలను ఖండించిన మంత్రి కొండా సురేఖ



**వేములవాడ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ తేల్చి చెప్పారు. ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను మంత్రి సురేఖ ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాలపై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది మంత్రి అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లను మంత్రి సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించమని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# మంచి విద్యా వ్యవస్థతోనే మంచి సమాజం సాధ్యం..

- విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలి..
- ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి..
- వంద శాతం హాజరుతో.. వంద శాతం ఉత్తర్ణతే లక్ష్యం కావాలి
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అమర్

**పెద్ద పంజాణి, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మంచి సమాజం రూపొందాలంటే మంచి విద్యా వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం రాయలపేట ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే పిటిఎం (పేరెంట్స్, టీచర్స్ మీటింగ్) అని పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య బలోపేతానికి తీసుకుంటున్న నిర్ణయాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను భాగస్వామ్యులు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో మరియు సమాజం శాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడానికి అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ



పాఠశాలలో బలోపేతం కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల 100 శాతం హాజరుతో పాటు ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకుముందు విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇదే పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి చిత్రీకరించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి బొమ్మను ఆయనకు బహుకరించగా ఆ విద్యార్థిని ఆయన అభినందించారు. తదనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ఆయన చేతుల మీదుగా బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట ఎస్సీ సెల్ కార్యదర్శి డాక్టర్, నోము రాజు,నాయకులు ఆనంద్, చలపతి,సుధాకర్ రెడ్డి మురహర రెడ్డి, రోజా రెడ్డి,ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ ప్రసన్న కుమార్,ఎంఈవోలు గోపాల్ రెడ్డి, తులసి రామ్,పాఠశాల హెచ్ఎం రత్నమ్మతో పాటు,పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ హత్య కేసులో ముద్దాయిల అరెస్ట్

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** డిసెంబర్ రెండో తారీఖున స్థానిక బిజిఆర్ లాడ్జి రూమ్ నెంబర్ 206లో రౌడీ షీటర్ కొప్పుల రాఘవేంద్ర కుమార్ అలియాస్ పప్పీ (32) హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. శనివారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మమాట్లాడుతూ పప్పీ



హత్యకేసులో ముద్దాయి లైన పట్టణంలోని సాయికుటీర్ రోడ్డు కు చెందిన యనమల లోకేష్ రెడ్డి, దొర్రసానిపల్లె రోడ్డు బొర్రా కాంప్లెక్స్ కు చెందిన వడ్ల షేక్ మూజీబ్, నడింపల్లి వీధికి చెందిన వేంపల్లి సునీల్ కుమార్ రెడ్డి అనే ముగ్గురు స్థానిక పొద్దుటూరు టౌన్ ఆర్టీసీ రోడ్డు స్మశానం దగ్గర వుండగా పొద్దుటూరు డిఎస్పి పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. పాత కక్షలు మానసులో ఉండటం వల్ల ముగ్గురు ముద్దాయిలు లాడ్జిలో రూమ్ తీసుకొని మద్యం తాగుతున్నప్పుడు మాట మాట పెరిగడం వాళ్ళ గాజు లిక్కర్ బాటిల్ తో కొట్టి, తల వెనుక భాగమున రక్తగాయము కలిగించి కింద పడిన రాఘవేంద్రను కదలకుండా పట్టుకుని నడుములపై కూర్చుని గొంతును కాళ్ళతో అదిమి పట్టుకొని ఊపిరాడకుండా చేసి చంపారన్నారు. ముద్దాయిలను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సంజీవరెడ్డి, శ్రీనివాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెలిచిన పాలపు నాగలక్ష్మి, ఉప నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా గెలిచిన పాలపు కోటేష్ అతని కార్యవర్గ సభ్యులు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,అంబర్పేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):*

## సీఎం కప్ క్రీడలకు ఎంపికలు



**వరంగల్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** సీఎం కప్పు పోటీలకు తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో శాయంపేట మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలలో గ్రామస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు వ్యాయామ ఉపాధ్యాయులు బొలిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించనైనది. శనివారం కబడ్డీ, యోగా, వాలీబాల్ అంశాలలో గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించి, మండల స్థాయిలో జరిగే పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు కమలాకర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పత్తిపాక గ్రామ కార్యదర్శి కె.రాజారాం, హాజరయ్యారు కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మాధవి, టి.శ్రీనివాస్, పరిశీలకుడు స్విమ్మింగ్ పూల్ కోచ్ నవీన్ ఉపాధ్యాయులు రఘు, అనిత, సోంబాబు, విజయ్ కుమార్,విజయ, కిరణ్మయి, చాను పాషా క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా. మండల స్థాయి పోటీలు ఈనెల 10 నుండి 12 వరకు శాయంపేట జూనియర్ కళాశాలలో జరుగుతాయని ఎంపికైన క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని పి ఈ టి బొలిశెట్టి కమలాకర్ కోరారు.

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడుగా సత్యరాజ్



**కడప, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ కడప కలెక్టరేట్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కొంతకాలంగా కడప జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న పాలెం సంజీవయ్యను గౌరవాధ్యక్షులుగా కడప నగర అధ్యక్షులుగా పనిచేస్తున్న చెంచుల డేవిడ్ సత్యరాజును కడప జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం ఇరుగురు కలిసి రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో సత్కరించి పూలమాలు వేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీ వేసి సంఘాన్ని బలోపేతం చేసి ఎస్సీ వర్గీకరణను ఎదుర్కొనే దిశగా మనం పోరాడాలని కోరారు. మరి అదే విధంగా మాలలు దోచుకుంటున్నారు. అన్న పదం ఏ విధంగా వర్తిస్తుంది. మేమేమన్నా మీ పిల్లలు చదువుకునే చదువుకు అడ్డపడుతున్నామా లేకుంటే విద్య చెప్పే అధ్యాపకులు మాలలకు ఏమన్నా ప్రత్యేకంగా చెబుతున్నారా అని ప్రశ్నించారు. అంతేకాకుండా మాలలు మనువాదులు అన్న పదాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇక రాబోవు రోజుల్లో మాల సత్తా చూస్తారని ఎస్సీ వర్గీకరణ ఖచ్చితంగా తిప్పి కొడతామని ఈ సందర్భంగా హెచ్చరించడం అయినది. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె.దీపక్, బీసీ నాయకులు భాస్కర్, జయరాజు, మల్లికార్జున, కానాల సతీష్ కుమార్, గంగాదేవి, ఉమాదేవి, లక్ష్మీదేవి, గంగ, బత్తల ప్రవీణ్ కుమార్, ఎల్లయ్య, సంతోష్, జ్యోతి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భగవద్గీత ప్రవచనాలు




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇస్కాన్ కేంద్రంలో ఆదివారం ఉదయం భగవద్గీతా ప్రవచనాల కార్య క్రమం ఉంటుందని ఇస్కాన్ ప్రతినిధులు రామ్మోహన్, శబరీష్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పరమపూజ్య శ్రీమద్ భక్తివికాస స్వామి మహారాజ్ పాల్గొని ప్రవచనాలు చేస్తారన్నారు. ఈయన లండన్ పుట్టి 20 ఏళ్ల వయసులో ఇస్కాన్ చేరి 50 ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తూ భగవద్గీత తత్వాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. భక్తివికాస స్వామి చాలా పుస్తకాలు రచించారన్నారు. స్వామి వారు భగవద్గీత గురించి, అందులోని అంశాల గురించి ప్రవచిస్తారని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.




## మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి అవార్డు

**రవీంద్ర భారతిలో సీఐడీ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అందజేత**



**బాలాపూర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** హేవేన్ హెూమ్స్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా హేవేన్ హెూమ్స్ సొసైటీ ఫౌండర్ జి.వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాలల్లో విశిష్టసేవలు అందిస్తున్న సమాజ సేవకులను గుర్తించి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సేవ భారత్ అవార్డ్-2024 లలో భాగంగా సీఐడీ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ మాతృదేవోభవ అనాథాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరికి అందజేశారు. మానసిక వికలాంగులు అనాధలను ,తప్పిపోయిన వారిని బాగుచేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ అనాధలు, మానసిక వికలాంగులకు సేవలో గట్టు గిరి ఇందిరా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనాధ శవాలకు స్వంత కొడుకులా తలకొరివి పెట్టి వారికి అంత్యక్రియలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. గట్టు గిరి ఇందిరా దంపతులు మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 182 అవార్డులు అందుకోవడం జరిగిందని, అదేవిధంగా తాము చేస్తున్న సేవలను గుర్తించి సేవా భారత్ అవార్డ్-2024 ను అందించటం చాల సంతోషంగా ఉందని అన్నారు. సమాజ సేవ పట్ల మరింత బాధ్యతను పెంచిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సెషన్ జడ్జి నేరెళ్ల మాల్యాద్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. అనురాధ, మేడోజు కీర్తి, లతా గౌడ్, డా. ఎన్ఎస్ సుధారాణి, సుధాకర్, సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల సొమ్ము రికవరీ

**బాధితులకు అందజేసిన నెరేడ్ మెట్ పోలీసులు**



**మల్కాజిగిరి, డిసెంబర్7 (నిఘా న్యూస్):** నేరమెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసాలకు గురైన 47 మంది బాధితుల సొమ్మును పోలీసులు రికవరీ చేశారు. దీనికి సంబంధించిన సుమారు 3.6 లక్షల రూపాయలను బాధితుల బ్యాంక్ కాతాల్లో జమ చేశారు. మోసానికి గురైన అతి తక్కువ కాలంలో సైబర్ పోర్టల్ లో నమోదు చేయడం వలన మేము వెంటనే లీగల్ ప్రాసెస్ ద్వారా పట్టి సొమ్మును గుర్తించి కోర్టు ద్వారా వారికి తిరిగి ఎకౌంట్‌కు రిఫండ్ అయ్యే విధంగా ప్రాసెస్ చేయడం జరిగినదని సిఐ సందీప్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఆర్డర్స్ కాపీలను శనివారం పోలీస్ స్టేషన్ నందు వారికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన తమకు నెరేడ్ మెట్ పోలీసుల సహకారంచి రికవరీ చేసినందుకు బాధితులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఒకవేళ సైబర్ మోసానికి గురైనప్పుడు వెంటనే స్పందించి సైబర్ పోర్టల్‌కు లేదా 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు. డబ్బు రికవరీకి సహకరించిన నేరేడ్మెట్ సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య, నాగ లత కోర్ట్ కానిస్టేబుల్ గౌతమ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్, సైదులు తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో..

# స్వాముల ఆందోళన

- **గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డు తీరుపై నిరసన**
- **దేవాదాయ శాఖకు ఫిర్యాదు కోసం సంతకాల సేకరణ**

**అంబర్‌పేట్, డిసెంబర్ 7(నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డు సభ్యులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తూ అయ్యప్ప స్వాములు శనివారం దేవాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని ట్రస్ట్ బోర్డ్ తీరును నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ దేవాలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ట్రస్ట్ బోర్డు విఫలమైందన్నారు. అయ్యప్ప దీక్షల సందర్భంగా దేవాలయంలో పడి వెలిగించే విషయంలో సైతం ట్రస్ట్ బోర్డ్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని తెలిపారు.

అయ్యప్ప సీజన్‌లో దేవాలయంలో నిర్వహించే పడికి పూజకు భక్తుల నుండి దేవాలయ ట్రస్ట్ 6,500ముక్కు పిండి వసూలు చేస్తుందని వారు ఆరోపించారు. పడిపూజ బుక్ కానీ సందర్భంలో ట్రస్ట్ వాళ్లు కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా ఆ దిశగా పూజలు నిర్వహించకుండా తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గురు స్వాములు ఆరోపించారు.

ఈ సందర్భంగా సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టిన గురు స్వాములు సోమవారం గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు



చేయనున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గురు స్వాములు సతీష్ ముదిరాజ్, అంబటి గిరిరాజు, తిరుపతి గుప్తా, మురుగన్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ రెడ్డి, వన్నడి రమేష్, శివ కుమార్ గుప్తా, కనకయ్య, బాగ్ లింగంపల్లి శంకర్, తవిటి వెంకటేష్ ముదిరాజ్, మూర్తి, బంగారు మధు, కృష్ణ, నవీన్ యాదవ్, సుశీల్, కూన సాయి, గోవర్ధన్ గౌడ్, నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలు గొర్రెలు ఇచ్చి...

# బీసీలను బిచ్చగాళ్లను చేస్తున్నారు

**బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య**

**భువనగిరి, డిసెంబర్ 7(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి లకు 42శాతం కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30సం.రాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు బర్రెలు పందులు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి ఈ అగ్రకుల ప్రభుత్వాలకు మనసు రావడం లేదు. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని భయపడుతున్నారు. భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు



చదువుకునే పేద పిల్లలకు ఫీజులు కూడా కట్టే స్థితిలో లేదన్నారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ,పల్లగొర్ల మోదీరాందేవ్,వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్, వంశీ, జంగయ్య, బాలస్వామి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో శిఖం భూమిపై కన్ను

**కబ్జాదారులకు అండగా నిలిచిన నేతలు**



కరీంనగర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్): కరీంనగర్ రూరల్ సంబంధించిన సీతారాంపూర్ కాలనీలో సర్వేనెంబర్ 71 గల శిఖం భూమిలో కబ్జాదారులు ప్రహరీ గోడ నిర్మించడమైనదని దీన్ని కాపాడవలసిన అధికారులు, రాజకీయ నాయకులు కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని. ఎమ్మార్వో వెంటనే ఇట్టి నిర్మాణంపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని, విచారణ పూర్తి అయ్యేవరకు ఇట్టి నిర్మాణాన్ని ఆపాలని పట్టణవాసులు డిమాండ్ చేశారు. ఇట్టి సర్వే నెంబర్ పక్కన గల శుభం గార్డెన్స్ ఉన్న భూమి కొంత భాగం శిఖం భూమిగా ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. శిఖం భూమిని కాపాడాల్సిందిగా ప్రజలు కోరారు.

## వ్యాపారస్తుల చేతుల్లోకి రాజన్న కోడెలు..?

**రైతులకు కాకుండా వేరే వ్యక్తులకు ఇవ్వడంపై**

**బిజెపి బిఆర్ఎస్ ధర్నా**



**వేములవాడ, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** తెలంగాణలోని అతి పెద్ద పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అక్రమంగా 60కోడేలను ఒకరికి అప్పజెప్పడంపై బీజేపీ టిఆర్ఎస్ నాయకులు రాజన్న కోడేలు రైతులకు కాకుండా అనుమానిత వ్యక్తులకు అప్పజెప్పడం సరైన విధానం కాదని భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన సంఘటనపై విచారణ జరిపి సంబంధించిన అధికారులను ఈవో ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సిఫారసు లెటర్‌తో కోడేలను పక్కదారి పట్టించడం జరిగిందని ఆగ్రహం వ్యక్తపరిచారు. మంత్రి తీరును నిరసిస్తూ ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## షాద్నగర్ ఎమ్మెల్యే పై పోలీసులకు ఫిర్యాదు

**కరీంనగర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే రాగద్వేషాలకు అతీతంగా ప్రవర్తించాల్సి పోయి మా కులాన్ని కించపరిచే విధంగా పరుష పదజాలం ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధమని, ఏ కులాన్నైన గౌరవించాలి కానీ, ఇలా వ్యవహరించడం సరికాదని వెంటనే ఎమ్మెల్యేపై చర్యలు తీసుకొని అనర్హత వేటు వేయాలని ఫిర్యాదులో కోరారు. అనంతరం పద్మనాయక వెలమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాటల వెనుక ఎవరో ఒకరు ఉన్నారన్నది వాస్తవమని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం, పీసీసీ అధ్యక్షులు సమాధానం చెప్పాలన్నారు. అధికార, ప్రతిపక్షల మధ్య విబేధాలు, విమర్శల పరంపరలు ఉంటే పార్టీ పరంగా తేల్చుకోవాలి తప్ప ప్రత్యేకించి కులాన్ని కించపరుస్తూ, అవమానిస్తూ మాట్లాడడం సముచితం కాదని, ఈ విషయంలో ఎమ్మెల్యే మాట్లాడిన తీరుపై ప్రతి ఒక్కరు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యేపై చట్టప్రకారం చర్యలు తీసుకొని ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇతను చేసిన వ్యాఖ్యలపై స్పందించకుంటే దశల వారీగా ఆందోళనలు చేపడతామన్నారు. మా కులం గాని, మా సంఘంగాని, మా నాయకులు గాని ఏనాడు ఇతర కులస్తులను కించపరుస్తూ మాట్లాడలేదని, మేము గౌరవప్రదంగా జీవిస్తూ



భారత రాజ్యాంగానికి కట్టుబడి చట్టాలను గౌరవించే సంస్కృతి మాది అని అన్నారు. ఒక ఎమ్మెల్యేగా శంకరయ్య చేసిన వ్యాఖ్యలు మా మనోభావాలను దెబ్బతీశాయని, అతను బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ లు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి చీటీ ప్రకాష్ రావు, గంద్ర సంపత్ రావు, బోయినపల్లి భూపతిరావు, నిమ్మనేని భీమ్ రావు, అనిల్ కుమార్ జువ్వాడి, చిట్టినేని మోహన్ రావు, సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్... ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఈహెచ్ఏసీ సమావేశం



**హైదరాబాద్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ), ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సంస్థలు ఎనిమిదో ఈక్విటబుల్ హెల్త్‌కేర్ యాక్సెస్ కన్సార్టియం(ఈహెచ్ఏసీ) సభ్యుల సమావేశాన్ని డిసెంబర్ 6,7వ తేదీల్లో నగరంలోని ఎల్వీపీఈఐ క్యాంపస్‌లో నిర్వహించినట్లు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న ప్రారంభమైన ఈ సమావేశానికి ఎల్వీపీఈఐ, ఫెర్నాండెజ్ ఫౌండేషన్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐఐఎం ఉదయపూర్ సెంటర్ ఫర్ హెల్త్ కేర్, సెయింట్ జాన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, అరవింద్ ఐ కేర్ సిస్టమ్ వంటి సంస్థల నుంచి చాలా మంది హాజరయ్యారని తెలిపారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్, ఈహెచ్ఏసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ డీవీఆర్ శేషాద్రి మాట్లాడుతూ అందరికీ సమానమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి కొత్త, మెరుగైన నమూనాలను అభివృద్ధి చేయడం, అధ్యయనం చేయడం, ప్రోత్సహించడం దీని ఉద్దేశం అన్నారు.

## పోలీసుల అదుపులో అక్రమ మట్టి టిప్పర్లు



**తూప్రాన్, డివిజన్ డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** మాసాయిపేట్ మండలంలోని బొమ్మారం గ్రామ పరిధిలో శనివారం నాలుగు టిప్పర్లు వాగు సమీపంలో నుండి మట్టిని తరలిస్తుండగా బొమ్మారం గ్రామస్తులు టిప్పర్లను అడ్డుకొని చేగుంట పోలీసులకు ఎమ్మార్వో కు సమాచారం అందించారు. తక్షణమే మాసాయిపేట మండల ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి ఆర్ఐ. పోలీసులు అక్రమ మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం 3 టిప్పర్లను ఒక హిటాచిని చేగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని జ్ఞాన జ్యోతి తెలిపారు.

# బీసీ కులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలి

- **కురుమలకు అర్థ సంచార జాతులు (సెమీ నోమాడిక్ ట్రైబ్స్) రిజర్వేషన్ పునరుద్ధరించాలి**
- **తెలంగాణ బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం**
- **కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ**

**కరీంనగర్, డిసెంబర్ 7 (నిఘా న్యూస్):** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కి శనివారం వినతి పత్రం అందజేసిన కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ. గతంలో కురుమలకు 1970-71కి ముందు ఉన్న అర్థ సంచార జాతులు ఎస్ఎన్‌టి (సెమీ నోమాడిక్ ట్రైబ్స్) రిజర్వేషన్ పునరుద్ధరించాలి. గొర్రెల పెంపకం దారులైన కురుమలు సమాజానికి దూరంగా అడవులలో ఎండనక, వాననక గొర్రెల మేత కోసం వివిధ ప్రాంతాలు తిరుగుతూ,మన్నెం పేరుతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లుచూ కుటుంబాలకు, ఊరికి దూరంగా గొర్రెలను అడవి జంతువులను, క్రూర మృగాలను, విష సర్పాల నుండి తనను తాను గొర్రెలను కాపాడుకుంటూ, ప్రాణాలను విక్కీ చేయకుండా వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న గొర్రెల కాపరికి గతంలో సెమీ నోమాటిక్ ట్రైబ్స్ ఏడు శాతం రిజర్వేషన్ ఉండేది. ప్రస్తుతం బీసీ కులాలతో పోటీపడే స్థితిలో లేనందున ప్రభుత్వం నుండి తమకు వచ్చిన వాటాను తాము అనుభవించాలంటే విద్య ఉద్యోగం రాజకీయ ఆర్థిక సాంఘిక సామాజిక రంగాలలో సమాన వాటపొందాలంటే, అందుకోవాలంటే ఎస్ఎన్‌టి రిజర్వేషన్ పునరుద్ధరించాలి. లేదా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1971లో అప్పుడున్న బీసీ కులాల జనాభా ప్రాతిపదికన బీసీల ఏబిసిడి వర్గీకరణ జరిగినది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు విడి



పోయిన తర్వాత తెలంగాణలో ఉన్న కొన్ని కులాలు ఆంధ్రప్రదేశ్‌లో లేనందున, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని కులాలు తెలంగాణలో లేనందున ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న కుల గణన కులాల జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి వాటా వారికి అందే విధముగా బీసీ కులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులాల జనాభా ఆధారంగా అప్పటి ఏబిసిడి వర్గీకరణ బీసీ కులాలలో జరిగినది. తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల వారీగా ఉన్న బిసి కులాల ఆధారంగా అప్పుడు ఏబిసిడి వర్గీకరణ జరిగినది. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకముగా ఏర్పడిన తర్వాత ఆంధ్ర రాయలసీమ కులాలు కొన్ని ఇక్కడ లేనందున ప్రస్తుతం జనాభాలో కులాల నిష్పత్తి మారినందున ప్రస్తుతం జరుగుతున్న జనాభా కుల గణన ఆధారంగా, జనాభా ప్రాతిపదికన ఉన్న జనాభా నిష్పత్తి ప్రకారం ఏబిసిడి వర్గీకరణ జరగాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ ప్రకారం ఏబిసిడి గ్రూపులలో కొన్ని కులాలు మాత్రమే లబ్ధి పొందుచు విద్యా ఉద్యోగ రాజకీయ సాంఘిక సామాజిక ఆర్థిక రంగాలు కొన్ని కులాలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయి. కావున అన్ని కులాలకు సమన్యాయం జరగాలంటే ప్రస్తుతం ఉన్న బీసీ జనాభా, కులాల వారీగా నిష్పత్తి ప్రకారం ఏబిసిడి వర్గీకరణ జరగవలసిన అవసరం ఉన్నదని విజ్ఞప్తి చేశారు.

**Public Notice**

I VENKATAPURAM ANITHA Mother of 16133955L Rank SPR VENKATAPURAM VIGNESHWAR REDDY Presently Residing At Village - Manoharabad, Post- Manoharabad, Tehsil- Manoharabad, Police station - Manoharabad, District- Medak, Telangana, Pin- 502336 That I have changed My Name From VENKATPURAM ANITHA To VENKATAPURAM ANITHA Vide Affidavit.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com